సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242






తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :87 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, బుధవారం 15-04-2026


## తిరుమల భక్తులకు గుడ్ న్యూస్

- 18న జులై నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల
- 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు
- 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం కోటా



తిరుమలకు ఎప్పుడెప్పుడు వెళ్లి శ్రీవారిని దర్శించుకుందామా అని అనుకునే వారికి టీటీడీ గుడ్ న్యూస్ అందించింది. జులై నెలకు సంబంధించి శ్రీవారి ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన కోటాను - మిగతా 2 లో

## చార్‌ధామ్ లో పెరిగిన పూజా రుసుములు

- తొలిసారిగా రూ.11 లక్షల మెగా పూజ
- త్వరలో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం
- ఈ క్రమంలో కీలక నిర్ణయం తీసుకున్న కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ)
- పూజా రుసుములు పెంచుతున్నట్లు వెల్లడి



మరికొద్ది రోజుల్లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ (బీకేటీసీ) కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆలయాల్లో సాధారణ, ప్రత్యేక పూజల రుసుములను 5-10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అలాగే రూ.11 లక్షల విలువైన ఒక ప్రత్యేకమైన - మిగతా 2 లో

## ఏపీలో 'పుర' పోరుకు సన్నాహాలు




- పునర్విభజనతో పెరగనున్న డివిజన్లు, వార్డులు
- పురపాలక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు
- 13 నగరాలు, 87 పట్టణాల్లో మొదలైన పునర్విభజన
- కొత్తగా పెరగనున్న 772 డివిజన్లు, వార్డులు

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు మొదలయ్యాయి. 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో - మిగతా 2 లో

## అమరావతి బిల్లుకు రాజముద్ర



- రాష్ట్రపతి ముర్ముకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్, ఎంపీలు
- ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

రైతుల త్యాగాలను, సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని రాష్ట్రపతి ప్రశంసించారని లోకేశ్ వెల్లడి అమరావతి ప్రస్థానంపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను - మిగతా 2 లో

## పారిశ్రామిక విధానంలో
# ఏపీ దూకుడు
### ఆశ్చర్యపోయిన కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి

- పరిశ్రమల ఏర్పాటులో నిబంధనల సరళీకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 800కు పైగా ఉన్న రూల్స్‌ను 100 లోపునకు తగ్గించాలని అధికారులకు ఆదేశం
- మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమలుకు ఆర్డినెన్స్ జారీకి సూచన
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే తమ లక్ష్యమని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- డీ-రెగ్యులేషన్ ఫేజ్-3లో ఏఐ, టెక్నాలజీ వినియోగించాలని కేంద్రానికి సీఎం సూచన




ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పరిశ్రమల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, అనవసర నిబంధనలను తొలగించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 ప్రతిపాదనలపై సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, పారిశ్రామిక అనుమతుల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పలు ఆదేశాలు జారీ చేశారు.

ఏపీ స్పీడ్ బాగుంది!

రాష్ట్ర ప్రభుత్వ వేగాన్ని, ఆలోచనా విధానాన్ని చూసి కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన దానికంటే రాష్ట్రం ఎంతో ముందుందని ప్రశంసించారు.

## పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

- నారీ శక్తి వందన్ సమ్మేళన్‌లో ప్రధాని కీలక వ్యాఖ్యలు
- మహిళా రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దపు పెద్ద నిర్ణయం
- 2029లోగా అమలు చేయాలని లక్ష్యం
- న్ని పార్టీల సహకారం అవసరమని మోదీ పిలుపు
- రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని మోదీ పిలుపు
- మహిళలకు తోడుగా ఉండే విధంగా!




దేశం కొత్త చరిత్రను లిఖించడానికి అతి చేరువలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయాల్లో ఒకటిగా నిలిచే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన నారీ శక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఈ నిర్ణయం పూర్తిగా మహిళల సాధికారతకు అంకితమైందని స్పష్టం చేశారు.

## కష్టకాలంలో భారత్ మాకు అండగా నిలిచింది: ఇరాన్

- ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ కీలక కామెంట్స్
- భారత్ చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపిన టెహ్రాన్ నేత
- హోర్ముజ్ జలసంధిపై కూడా అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి మాట్లాడారు





యుద్ధ సమయంలో భారత ప్రభుత్వం, ఇక్కడి ప్రజలు తమకు మద్దతుగా నిలిచారని ఇరాన్ పేర్కొంది. భారత్ చూపిన ఆదరణపై హర్షం వ్యక్తం చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ - మిగతా 2 లో

## తుర్కియే నుంచి బిలియన్ డాలర్లు
### అందమైన అమ్మాయి భార్యగా కావాలి: ఉగాండా ఆర్మీ చీఫ్ వింత డిమాండ్



ఉగాండా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, దేశాధ్యక్షుడు యోవేరి ముసెవెని కుమారుడైన ముహూజీ కైనెరుగబా, తుర్కియే ముందు కొన్ని సంచలన, విచిత్రమైన డిమాండ్లను ఉంచారు. తుర్కియే తమకు 1 బిలియన్ డాలర్లు చెల్లించాలని, అదనంగా ఆ దేశంలో అత్యంత అందమైన అమ్మాయిని తనకిచ్చి వివాహం చేయాలని ఆయన కోరడం

## కరోనా రెండో డోస్ నన్ను చంపేసినంత పనిచేసింది
### ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు




టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చేసిన ఒకే ఒక్క పోస్ట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాక్సిన్‌పై కొత్త చర్చకు దారితీసింది. ఫైజర్ కంపెనీకి చెందిన కొవిడ్ వ్యాక్సిన్ రెండో డోసు తీసుకున్నప్పుడు అది తనను చంపేసినంత పనిచేసిందని, ఆసుపత్రిలో చేరాల్సి వస్తుందేమోనని భయపడ్డానని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జర్మనీ పార్లమెంటులో - మిగతా 2 లో

## కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

- 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు
- అంగన్ వాడీ ఫోన్ల కొనుగోలు విషయంలో నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపాటు
- 48 గంటల్లో పోస్టులు తొలగించి క్షమాపణలు చెప్పాలని నోటీసులు



అంగన్ వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార - మిగతా 2 లో

## ఇదెక్కడి దరిద్ర రాజకీయం.!.

- సీఎం రేవంత్ ప్రభుత్వంపై పోచారం శ్రీనివాస్ రెడ్డి ఫైర్.. వీడియో..
- అసలు తెలంగాణలో పాలన నడుస్తుందా అంటూ గరం గరం అయ్యారు.
- కాంగ్రెస్ ప్రభుత్వంకు పోచారం చివాట్లు..
- కాళ్లు పట్టుకోవాలా అంటూ ఫైర్..
- ఫ్లిప్‌కార్ట్‌లో మోటో +35 5+పై భారీ ఆఫర్స్.. రూ.4 వేల లోపే కొనే ఛాన్స్!




సీనియర్ నేతను మంత్రిగా పనిచేసిన తన ఫోన్ కాల్ ను సైతం తెలంగాణ మంత్రులు లేపడంలేదని పోచారం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాలు సమ్మర్ లో మరింత హీట్ ను పెంచుతున్నాయి. ఇప్పటికే జీవన్ రెడ్డి అంశం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య పెద్ద రచ్చగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై జీవన్ రెడ్డి ఆరోపణల అస్త్రాలను సంధిస్తునే ఉన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి టార్గెట్ గా చేసుకుని ఏపీపారేస్తున్నారు. రేవంత్ పాలనతో కాంగ్రెస్ గ్రాఫ్ దిగజారిందన్నారు. పీసీసీ కూడా రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తుందన్నారు. ఈ రచ్చ కొనసాగుతుండగానే నిజామాబాద్ జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో మరింత అగ్నికి ఆజ్యం పోసేలా మారాయి. ముఖ్యంగా వర్ని మండలం సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులు ఎందుకు విడుదల చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల పనులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల విడుదలపై తెలంగాణ మంత్రులకు ఫోన్ లు చేసిన పట్టించుకోవడంలేదన్నారు. ఈ వయసులో వారి కాళ్లు పట్టుకోవాలా అంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వం పాలన నడుస్తుందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. తాను గతంలో ప్రజా ప్రతినిధుల

# కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి** – ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్ వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు. టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్ వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్ ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని వాటిని తొలగింటి, క్షమాపణలు చెప్పాల్సిందేనని బీఆర్ఎస్ అధినేతకు సీతక్క నోటీసులు పంపించారు.

# ఇదెక్కడి దరిద్ర రాజకీయం.!.

**మొదటిపేజీ తరువాయి** – సమస్యల కోసం అర్ధరాత్రి ఫోన్ వచ్చినా స్పందించినట్లు చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నేతల ఫోన్‌లను కూడా లిఫ్ట్ చేయకపోవడం సరైన పద్ధతి కాదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బఇదెక్కడి దరిద్ర రాజకీయాలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి పాలనను మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి తూర్పార బట్టారు. ఈ క్రమంలో కొంత మంది ఈ వ్యాఖ్యలపై పోచారం తిరుగుబాటు బావుటా ఎగరేశారా ఏంటీ అంటూ కొత్త ప్రచారం తెర మీదకు తీసుకొచ్చారు. మరికొంత మంది జీవన్ రెడ్డి ఇటీవల పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వంకు ఏంసలహా ఇచ్చారంటూ సెటైర్ లు వేశారు. అందుకే ఏదో హాడావిడి చేస్తున్నారని అంటున్నారు.

# తుర్కియే నుంచి బిలియన్ డాలర్లు..

**మొదటిపేజీ తరువాయి** – అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ డిమాండ్లను 30 రోజుల్లోగా నెరవేర్చకపోతే ఉగాండాలోని తుర్కియే రాయబార కార్యాలయాన్ని మూసివేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. సోమాలియాలో మౌలిక సదుపాయాలు, వ్యాపార ప్రాజెక్టుల ద్వారా టర్కీ భారీగా లాభాలు ఆర్జిస్తోందని, కానీ ఆ ప్రాంతంలో భద్రతా భారాన్ని మాత్రం ఉగాండా మోస్తోందని కైనెరుగబా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆరోపించారు. గత రెండు దశాబ్దాలుగా ఆఫ్రికన్ యూనియన్ మిషన్లలో భాగంగా ఉగాండా దళాలు సోమాలియాలో అల్-ఖైదాతో సంబంధమున్న అల్-షబాబ్ ఉగ్రవాద సంస్థపై పోరాడుతున్నాయని గుర్తుచేశారు. "వెన్నుపోటు పొడిచే స్నేహితుడు ఎవరికి కావాలి?" అని ప్రశ్నించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఉగాండా పౌరులు తుర్కియేకి వెళ్లవద్దని ఆయన సూచించారు. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఆయన మరో వివాదాస్పద ప్రకటన చేశారు. "దేవుడైన జీసస్ క్రైస్ట్ పవిత్ర భూమిని రక్షించడానికి, నా ఆధ్వర్యంలో లక్ష మంది ఉగాండా సైనికులను ఇజ్రాయెల్‌కు పంపడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని ప్రకటించారు. కైనెరుగబా ఇలాంటి విచిత్రమైన ప్రకటనలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2022 అక్టోబర్‌లో ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని వివాహం చేసుకునేందుకు ప్రతిఫలంగా 'భూమిపై అత్యంత అందమైనవి'గా వర్ణించిన 100 అంకోలే ఆవులను ఇస్తానని బహిరంగంగా ప్రకటించి ఆయన వార్తల్లో నిలిచారు.

# కరోనా రెండో డోస్ నన్ను చంపేసినంత పనిచేసింది

ఫైజర్ మాజీ సైంటిస్ట్ ఒకరు చేసిన ఆరోపణల వీడియోను షేర్ చేస్తూ మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడంతో వివాదం రాజుకుంది.

**నిపుణులు ఏమంటున్నారు?**

అయితే, స్టెర్జ్ లెక్క ఒక అంచనా మాత్రమేనని, అది శాస్త్రీయంగా నిరూపితమైన అధ్యయనం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత జరిగిన మరణాలన్నీ వ్యాక్సిన్ వల్లే జరిగాయని చెప్పలేమని, అమెరికాలోని రిపోర్టింగ్ విధానానికి సంబంధించిన గుణకాన్ని జర్మనీకి వర్తింపజేయడం సరికాదని విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు, వ్యాక్సిన్ల ప్రయోజనాలు వాటి రిస్క్‌ల కంటే చాలా ఎక్కువని యూరోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ వంటి సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సోకడం వల్ల గుండె సంబంధిత సమస్యలు (మయోకార్డైటిస్) వచ్చే ప్రమాదం, వ్యాక్సిన్ వల్ల వచ్చే ప్రమాదం కంటే 10 రెట్లు ఎక్కువని స్టాన్‌ఫోర్డ్ మెడిసిన్ అధ్యయనం పేర్కొంది.

# అమరావతి బిల్లుకు రాజముద్ర

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రపతికి అందజేత ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజముద్ర వేయడం చరిత్రాత్మకమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపేందుకు, మంత్రి లోకేశ్ నేతృత్వంలోని ఎన్డీఏ ఎంపీల బృందం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ చారిత్రక నిర్ణయంతో "మా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మా రాజధాని అమరావతి" అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునేలా చేశారని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్, పర్యావరణ హిత నిర్మాణాల విశేషాలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్రపతికి అందజేశారు.

రైతుల త్యాగఫలం అమరావతి

రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో రైతులు కేవలం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా త్యాగం చేశారని లోకేష్ రాష్ట్రపతికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వారిపై దాడులు జరిగినా, అక్రమ కేసులు బనాయించినా వెనకడుగు వేయకుండా శాంతియుతంగా ఉద్యమం కొనసాగించారని వివరించారు.

# పారిశ్రామిక విధానంలో ఏపీ దూకుడు

**మొదటిపేజీ తరువాయి** – డీ-రెగ్యులేషన్ ఫేజ్-3ని ఎప్పుడు ప్రారంభిస్తారని సీఎం ఆరా తీయగా, జూన్ నుంచి దానిపై కసరత్తు చేస్తామని సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని చంద్రబాబు సూచించారు. తాము ఇప్పటికే డేటా లేక్, రియల్ టైం డేటా, సీఎఫ్ఎంఎస్, అవేర్-2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అధునాతన వ్యవస్థలను వినియోగిస్తున్నామని కేంద్ర బృందానికి వివరించారు.

## 800 నిబంధనలు ఇక 100కి కుదింపు

ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న 800కు పైగా నిబంధనలను కేవలం 100 లోపునకు కుదించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పర్మిషన్లు, లైసెన్సుల సంఖ్యను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని స్పష్టం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే అది జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా చూడాలని, డబుల్ లైసెన్సింగ్ వంటి పద్ధతులను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఈ సంస్కరణలన్నింటినీ మే నెలాఖరులోగా అమల్లోకి తెచ్చేందుకు వీలుగా అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తు స్వీకరణ నుంచి అనుమతుల జారీ వరకు మొత్తం ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ చేయాలని, తద్వారా పారదర్శకతను పెంచాలని నిర్దేశించారు. ఈ మార్పుల వల్ల పరిశ్రమల ఏర్పాటుకు పట్టే సమయంలో 40 శాతం ఆదా కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. అయితే, నిబంధనల సరళీకరణ పేరుతో ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాల్లో రాజీ పడకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. వేధింపులకు ఆస్కారం లేని విధంగా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. అటవీ చట్టాలను కూడా వీలైనంత సరళీకృతం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి ఒక అడుగు ముందుకేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అదే రీతిలో, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించేందుకు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'ను పాటిస్తున్నామని వివరించారు.

# తిరుమల భక్తులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి** – విడుదల చేయనుంది. దీంతో ఎప్పటి నుంచో బుకింగ్స్? కోసం ఎదురుచూస్తున్న వారికి ఇదో గొప్ప అవకాశం అనే చెప్పాలి. ఈ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందంటే లాటరీ పద్ధతిలో ఎంపిక : ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ముఖ్య ఆర్జిత సేవలకు సంబంధించిన టికెట్ కోటాను టీటీడీ విడుదల చేయనుంది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి పవిత్ర సేవల కోసం భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోనున్నారు. ఈ సేవలకు టికెట్లు పొందేందుకు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. తర్వాత లాటరీ పద్ధతిలో ఎంపికైన భక్తులు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం లోపు డబ్బు చెల్లింపు పూర్తి చేసిన వారికి టికెట్లు కేటాయించనున్నారు. ఆన్?లైన్? ఆప్షన్? ఒక వరం : ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు మరో ప్రత్యేక టికెట్ విడుదల చేయనున్నారు. అందులో కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలకు సంబంధించిన టికెట్లు అందుబాటులోకి వస్తాయి. భక్తులు తమ ఆధ్యాత్మిక ఆశయాలను ఈ సేవల ద్వారా మరింత బలోపేతం చేసుకునే అవకాశాన్ని దేవస్థానం అందించింది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, దర్శన స్లాట్‌ల కోటా విడుదల చేయనున్నారు. ఈ టికెట్లను అక్కడికి వెళ్లి పొందడం కష్టతరంగా మారిన వారికి ఆన్?లైన్? ఆప్షన్? ఒక వరం అనే చెప్పాలి. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు : అలాగే, 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టికెట్లు, 11 గంటలకు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శన టికెట్లు విడుదల అవుతాయి. అంతే కాకుండా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడే భక్తులు, దివ్యాంగుల కోసం ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు కూడా అందుబాటులోకి వస్తాయి. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం పూర్తి చేసుకోడానికి టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ముందస్తు బుకింగ్స్? మేలు : 24వ తేదీ ఉదయం 10 గంటలకు, ప్రత్యేక రూ.300 ప్రవేశ దర్శన టికెట్లు విడుదల అవుతాయి. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదుల బుకింగ్ కోటా ప్రారంభం అవుతుంది. దీన్ని బట్టి, భక్తులు తమ వసతులను ముందుగానే బుక్ చేసుకొని, యాత్రను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చు. ఈ లింక్? ద్వారా బుకింగ్స్? : ఈ సేవా టికెట్లను భక్తులు సులభంగా **https://ttdevasthanams.ap.gov.in/** వేదిక ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఈ ఆన్‌లైన్ సేవల విధానం వల్ల భక్తులందరికీ సమానమైన, పారదర్శకమైన అవకాశం కలుగుతుంది. అందుచేత, భక్తులందరూ ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవచ్చని టీటీడీ అధికారులు

# ఏపీలో 'పుర' పోరుకు సన్నాహాలు

**మొదటిపేజీ తరువాయి** –డివిజన్లు, వార్డుల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. పాత, కొత్త డివిజన్లు, వార్డులకు 4 వైపులా హద్దులు నిర్ణయించాక ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారు. ఆపై మార్పులు, చేర్పులతో కలెక్టర్ ద్వారా ప్రభుత్వ తుది ఆమోదానికి పంపనున్నారు. పునర్విభజనతో డివిజన్లు, వార్డుల సంఖ్య 3,942కి పెరగనుంది. కొత్తగా 772 అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో 12 నగరపాలక సంస్థలు, 75 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది మార్చి 17తో ముగిసింది. మరో నగరపాలక సంస్థ, ఇంకో 12 పురపాలక, నగర పంచాయతీల్లో పాలకవర్గం పదవీకాలం నవంబరులో ముగియనుంది. పురపాలక ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది. ఆగస్టు, సెప్టెంబరులో ఎన్నికలు నిర్వహించాలన్న యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డివిజన్లు, వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్లు వేర్వేరుగా ఇటీవల జారీ చేసింది. ముందు నిర్ణయించిన ప్రకారం ఈ నెలాఖరుతో ప్రక్రియ పూర్తి చేయాలి. అధికారులు, సిబ్బంది జనగణన ఏర్పాట్లలో ఉన్నారన్న పురపాలక, నగరపాలక సంస్థల విజ్ఞప్తిపై వచ్చే నెలాఖరు వరకు గడువు పెంచారు. పునర్విభజనపై కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో రెండు రోజుల క్రితం పరిశీలన ప్రారంభమైంది. మిగిలిన చోట్ల రెండు, మూడు రోజుల్లో మొదలు కానుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రస్తుత ఒక్కో డివిజన్, వార్డుని రెండుగా విభజించొచ్చని అంచనా. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి, కడప నగరపాలక సంస్థల్లో డివిజన్లు కొత్తగా 20 వరకు పెరగనున్నాయి.

**వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాలు :** బీసీల గణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ వచ్చే నెలలో నివేదిక ఇవ్వనుంది. దీని ఆధారంగా వార్డులు, డివిజన్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితాల తుది ప్రచురణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలు నెలాఖరులోగా కొలిక్కి రానున్నాయి. ఓటర్ల జాబితాల 2026 మార్చి 9న ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం పురపాలకశాఖను ఆదేశిస్తూ ఫిబ్రవరి 6న నోటిఫికేషన్ ఇచ్చింది. కొంత సమయం కావాలన్న ఆ శాఖ విజ్ఞప్తిని రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించింది. ఓటర్ల జాబితాల ప్రచురణకు మరోసారి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది.

**ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించకపోవచ్చు :** రాష్ట్రంలో 87 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ప్రస్తుత వార్డుల సంఖ్య 2,445 కాగా పునర్విభజన తరువాత వార్డుల సంఖ్య 3020కి చేరనుంది. మొత్తం 575 వార్డులు పెరగనున్నాయి. 13 నగరపాలక సంస్థల్లో ప్రస్తుతం 172 డివిజన్లు ఉండగా పునర్విభజన తర్వాత వాటి సంఖ్య 922 కానుంది. రాష్ట్రంలో 23 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు సంబంధించి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నందున వాటికి ప్రస్తుతానికి ఎన్నికలు నిర్వహించకపోవచ్చని తెలుస్తోంది. చుట్టూ పంచాయతీలు, గ్రామాలను పుర, నగరపాలక సంస్థల్లో గత పుర ఎన్నికల ముందు విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు కోర్టుల్లో కేసులు వేశారు. ఇవి పరిష్కారమయ్యాక వీటిలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఎవర్ని నియమిస్తారన్న దానిపైనా ఆసక్తి నెలకుంది. త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న ఒక ×ూూ పేరు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. నెలాఖరులోగా కొత్త కమిషనర్‌ను నియమించే అవకాశాలున్నాయి.

# పార్లమెంటు కొత్త చరిత్ర లిఖించడానికి చేరువలో ఉంది

**మొదటిపేజీ తరువాయి** –**మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం**

దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలక దశలో ఉన్న ఈ సమయంలో మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం అత్యవసరమని మోదీ అన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న మహిళా రిజర్వేషన్ అంశంపై ఇప్పుడు స్పష్టమైన ముందడుగు పడబోతోందని పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక బిల్లు కాదు. మహిళల శక్తికి అంకితమైన నిర్ణయం. దేశ భవిష్యత్తు సంకల్పాలను నెరవేర్చే దిశగా ఇది కీలకమైన అడుగు" అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అవసరం దాదాపు నాలుగు దశాబ్దాలుగా చర్చలో ఉందని, అన్ని రాజకీయ పార్టీలూ తమ తమ స్థాయిలో ఈ అంశాన్ని ముందుకు తీసుకువచ్చాయని మోదీ గుర్తు చేశారు. 2023లో పార్లమెంట్‌లో నారీ శక్తి వందన్ అధినియమాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఆ సమయంలోనే 2029లోగా అమలు చేయాలని అన్ని పార్టీలు కోరిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు.

**రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని మోదీ పిలుపు**

ఈ నేపథ్యంలో 2029ను లక్ష్యంగా పెట్టుకుని మహిళా రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధాని తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ఈ అంశంపై సమగ్ర చర్చలు జరగనున్నాయని చెప్పారు. ఈ ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహకరించాలని పిలుపునిచ్చారు. "సమష్టి కృషితో పార్లమెంట్ గౌరవం మరింత పెరుగుతుంది. దేశంలోని ప్రతి మహిళ గర్వపడేలా ఈ నిర్ణయం ఉండాలి" అని అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, పాలనలో సహజ భాగంగా మారాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. ఈ బిల్లు ఆ దిశగా ఒక పెద్ద అడుగు అవుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళల పాత్రను ఉదాహరణగా చూపిస్తూ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షలాది మహిళలు స్థానిక సంస్థల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నారని చెప్పారు. సుమారు 14 లక్షలకుపైగా మహిళలు స్థానిక సంస్థల్లో సేవలందిస్తున్నారని, కొన్ని రాష్ట్రాల్లో వారి ప్రాతినిధ్యం 50 శాతానికి చేరుకుందని వివరించారు. ఇది మహిళల నాయకత్వానికి నిదర్శనమని అన్నారు.

**మహిళలకు తోడుగా ఉండే విధంగా!**

దేశంలో రాష్ట్రపతి నుంచి ఆర్థిక మంత్రివరకు కీలక పదవుల్లో మహిళలు సేవలందించడం గర్వకారణమని మోదీ పేర్కొన్నారు. మహిళలు తమ ప్రత్యేకమైన రాజకీయ వారసత్వాన్ని నిర్మించుకుంటున్నారని, ఇది దేశ అభివృద్ధికి కీలకమని చెప్పారు. మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి అనేక పథకాలు అమలు చేస్తోందని ప్రధాని వివరించారు. పుట్టినప్పటి నుంచి జీవితాంతం వరకు మహిళలకు తోడుగా ఉండే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించామని చెప్పారు. ఇక మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన కీలక అంశాల్లో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) కూడా భాగమని సమాచారం. ప్రస్తుతం జనగణన ఆలస్యమవుతున్న నేపథ్యంలో 2011 జనగణన ఆధారంగా ఈ ప్రక్రియను కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. డెలిమిటేషన్ అనంతరం లోక్‌సభ స్థానాలు పెరగవచ్చని అంచనా. ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన సవరణ బిల్లు, అలాగే డెలిమిటేషన్ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ రెండు బిల్లులు రాజ్యాంగ సవరణలుగా ఆమోదం పొందాల్సి ఉంటుంది. మొత్తానికి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ నిర్ణయం దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశముంది.

# కష్టకాలంలో భారత్ మాకు అండగా నిలిచింది: ఇరాన్

**మొదటిపేజీ తరువాయి** – అయతుల్లా అలీ ఖమేనీ మరణించి 40 రోజులు పూర్తయిన సందర్భంగా దిల్లీలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఇరాన్ సుప్రీం లీడర్ అధికారిక ప్రతినిధి అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి కీలక కామెంట్స్ చేసారు. యుద్ధం సమయంలో భారత్ చూపిన సానుభూతికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం వైపు నిలబడే విషయంలో భారతీయులు ఎప్పుడూ ముందుంటారని మజిద్ హకీమ్ ఇలాహి కొనియాడారు. అయతుల్లా అలీ ఖమేనీని ఇలాహి 'అమరవీరుడు'గా అభివర్ణించారు. ఖమేనీ తన జీవితాన్ని అణగారిన వర్గాల కోసం అంకితం చేశారన్నారు.

"భారత్ మాకు మద్దతుగా నిలించింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అయతుల్లా మరణానికి నేటితో 40 రోజులు పూర్తయిన సందర్భంగా జరిగిన ఈ సభలో ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరికీ మేము కృతజ్ఞులు"

**– అబ్దుల్ మజిద్ హకీమ్**

హోర్ముజ్ జలసంధిపై కూడా అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి మాట్లాడారు. ఈ జలసంధి ఏ ఒక్క దేశానికో పరిమితం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది ప్రపంచ దేశాలన్నింటికీ చెందుతుందన్నారు. అలాగే, హోర్ముజ్ జలసంధిని దగ్బంధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను ఆయన తోసిపుచ్చారు.

ఇరాన్‌కు టోల్ చెల్లించే ఓడలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై కూడా ఇలాహి మాట్లాడారు. తాము ఈ జలసంధిని మూసివేయాలని అనుకోవడం లేదన్నారు. ఎవరికీ నష్టం కలిగించాలని తమకు లేదన్నారు. ఈ సమస్యలన్నింటికీ అమెరికానే కారణమని చెప్పారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై, పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని చెప్పారు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణించారు. దశాబ్దాలుగా ఇరాన్ రాజకీయాలను శాసిస్తున్న నేతను కోల్పోవడం ఆ దేశానికి తీరని లోటుగా మారింది. ఆయన మరణం తర్వాత పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది.

**ఇరాన్?తో వ్యూహాత్మక సంబంధాలు**

అమెరికా- ఇరాన్ యుద్ధం వేళ ప్రపంచ దేశాలు రెండు పక్షాలుగా చీలిపోగా, భారత్ మాత్రం సంయమనంతో ముందుకెళ్లింది. ఇరాన్?తో భారత్?కు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు వంటి ప్రాజెక్టులు భారత్‌కు అత్యంత కీలకం. అలాగే, ఇరాన్- భారత్ మధ్య బలమైన సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి. మధ్య ఆసియాతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇరాన్?తో మంచి సంబంధాలను కలిగి ఉండటం భారత్?కు చాలా ముఖ్యం. అందుకే ఇరాన్- అమెరికా యుద్ధంలో భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న తెలుస్తోంది. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇరాన్- అమెరికా మధ్య మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధనం చేస్తామని ట్రంప్ ప్రకటించడంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. అంతర్జాతీయ జలాల్లో ప్రయాణించే నౌకలు ఇరాన్‌కు ఎలాంటి రవాణా సుంకాలు చెల్లించకూడదని, ఒకవేళ చెల్లిస్తే ఆ నౌకలను అమెరికా సైన్యం దారిమళ్లించి అదుపులోకి తీసుకుంటుందని ట్రంప్ తన సోషల్ మీడియా సోషల్ ట్రూత్ వేదికగా హెచ్చరించారు. జలసంధిని తెరుస్తామని గతంలో ఇచ్చిన హామీలను ఇరాన్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిందని, దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ట్రంప్ చెప్పారు. సముద్రంలో మైన్లు ఏర్పాటు చేశామన్న ఇరాన్ హెచ్చరికలను ట్రంప్ తోసిపుచ్చారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళ సామర్థ్యం కుప్పకూలిందని ఎద్దేవా చేశారు.

# చార్‌ధామ్ లో పెరిగిన పూజా రుసుములు

**మొదటిపేజీ తరువాయి** – మెగా స్పెషల్ పూజ కోసం ఒక ప్రత్యేక విధానాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించింది.

**మరికొద్ది రోజుల్లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం**

కాగా, చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 19న ప్రారంభం కానుంది. ఆ రోజున అక్షయ తృతీయన పురస్కరించుకుని యమునోత్రి, గంగోత్రి ఆలయాలను తెరుస్తారు. ఆ తర్వాత ఏప్రిల్ 22న కేదార్‌నాథ్ ఆలయాన్ని ఓపెన్ చేస్తారు. ఏప్రిల్ 23న ఉదయం 6.15 గంటలకు సంప్రదాయ ఆచారాల నడుమ బద్రీనాథ్ ఆలయ ద్వారాలను అధికారికంగా తెరుస్తారు. ఈ నేపథ్యంలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల నిర్వహణను పర్యవేక్షించే బీకేటీసీ చార్‌ధామ్ యాత్ర సన్నాహాలను చేస్తోంది. కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించే భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా ఈ ఏడాది అనేక చర్యలు చేపట్టింది. అంతేకాకుండా, వివిధ పూజా కార్యక్రమాలకు వసూలు చేసే రుసుములలో కూడా మార్పులు చేసింది. ఆలయ కమిటీకి ప్రధాన ఆదాయ వనరు దాతల నుంచి వచ్చే విరాళాలేనని బీకేటీసీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది తెలిపారు. పూజల ద్వారా వచ్చే నిధులను ఆలయ నిర్వహణ ఖర్చులకు వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. బీకేటీసీ నిర్వహణలో ఉన్న అన్ని ఆలయాల్లోనూ పూజా కార్యక్రమాల రుసుములను 5- 10 శాతం మేర పెంచుతున్నామని ప్రకటించారు. "ఈ ఏడాది ఆలయ కమిటీ అన్ని పూజలను కలిపి మెగా స్పెషల్ పూజ అనే ప్రత్యేక ప్యాకేజీని రూపొందిస్తోంది. వివిధ పూజలు చేయాలనుకునే భక్తులకు అన్నింటినీ ఒకే సమీకృత ప్యాకేజీలో పొందేలా చూడటమే ఈ చొరవ లక్ష్యం. ఈ పూజ రుసుము రూ. 11 లక్షలుగా నిర్ణయించాం. భగవంతునిపై ఉన్న ప్రగాఢ విశ్వాసంతో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రముఖ పారిశ్రామికవేత్తలు, దాతలు ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తున్నారు. వారు అనేక పూజలు చేయాలనుకున్నప్పటికీ గతంలో ప్రతి పూజను విడివిడిగా బుక్ చేసుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ యాత్రికులకు తరచుగా ఒక పెద్ద సవాల్‌గా మారుతోంది. అందుకే భక్తులు కోరుకున్న అన్ని పూజలను ఒకే ఏకీకృత మాడ్యూల్ ద్వారా పొందేందుకు వీలుగా ఆలయ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది." అని హేమంత్ పేర్కొన్నారు.

**రాత్రివేళ ప్రత్యేక పూజా కార్యక్రమం : బీకేటీసీ ఛైర్మన్**

"భక్తుల రద్దీ తక్కువగా ఉండే రాత్రి సమయంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన పుణ్యక్షేత్రాలు, పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. తిరుపతిలోని వెంకటేశ్వరుడి ఆలయంలో, వైష్ణో దేవి గుడిలో ఇలాంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. తత్ఫలితంగా, భక్తుల కోసం అదనపు ప్రత్యామ్నాయంగా ఇప్పుడు కేదార్‌నాథ్‌లో కూడా ఇలాంటి నమూనాను ప్రవేశపెట్టాం." అని బీకేటీవీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది స్పష్టం చేశారు.

**ట్రావెల్ ఏజెన్సీలు ఆందోళన**

మరోవైపు, చార్‌ధామ్ యాత్రకు ముందు యాత్రా మార్గంలో ఎదురయ్యే కొన్ని సమస్యలపై ట్రావెల్ ఏజెన్సీలు ఆందోళన చెందుతున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఈ ఏడాది యాత్రలో ఉత్సాహం కొరవడినట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఉత్తరాఖండ్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్ దబ్రాల్ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు అందుకు ఒక కారణం కావొచ్చని తెలిపారు. ముఖ్యంగా వంటగ్యాస్ కొరత కారణంగా గ్రూపుగా వచ్చే యాత్రికుల్లో ఉత్సాహం తగ్గినట్లు గమనించామని స్పష్టం చేశారు. "యాత్రా మార్గంలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి, కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటానికి రవాణా శాఖ ట్రిప్ కార్డులు, గ్రీన్ కార్డులు కలిగిన ఒక పటిష్టమైన వ్యవస్థను అమలు చేసింది. గ్రీన్ కార్డ్ వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికేషన్‌కు సంబంధించినది కాగా, ట్రిప్ కార్డ్ వాహనంలో ప్రయాణించే ప్యాసింజర్లకు సంబంధించినది. అంతేకాకుండా ప్రయాణికుల రిజిస్ట్రేషన్ వివరాలు గ్రీన్ కార్డ్ వ్యవస్థకు అనుసంధానమయ్యాయి. అయితే ఈ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయిలో కొన్ని ఆచరణాత్మక ఇబ్బందులు ఉన్నాయి." అని అజయ్ దబ్రాల్ వెల్లడించారు.

# సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మరియు ఇతర ఉన్నతాధికారులు మరియు పోలీసు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన అసమాన సేవలను మరియు రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ ఏడీసీపీ షమీర్, సి ఎస్ డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతురావు, ఆర్ఐ లు రామారావు, వీరలింగం, అనిల్, నాగరాజు రెడ్డి, నాగరాజు, వీరారెడ్డి, బి.డి టీమ్ సభ్యులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది మరియు కమీషనరేట్ కార్యాలయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మూసాపేట్ డివిజన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ..





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్, జనతా నగర్ లలో గల అంబేద్కర్ విగ్రహాలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించి, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడి, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్,సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళరావు, కర్క పెంటయ్య, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్,కర్క రవీందర్ , మల్లేష్,డాకయ్య , తుకారాం, రాజు, రాము, విష్ణు ,నాగరాజు, అంబేద్కర్ నగర్ అధ్యక్షులు కర్క నిఖిల్, కృష్ణ , సాయి,రమేష్, సురేష్ , ప్రభాకర్, ప్రదీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** బాలానగర్ లో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జరిగిన వేడుకలకు తెలంగాణ దళిత సంక్షేమ సంగ నాయకుల ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప దూరదృష్టి కలిగిన నాయకుడని, సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే, అంబేద్కర్ చూపిన సమానత్వం, విద్య, స్వాభిమానము మరియు సామాజిక న్యాయం అనే మార్గంలో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అవగాహన చేసుకుని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, నాగేంద్ర, వేముల మహేష్, జెన్నీ సునీల్, పండుగ సూర్య,నరేశ్, ఎస్. సుధీర్, ఆర్. దీపక్,పోలెబోయిన శ్రీనివాస్, బండ్రెడ్డి రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు విగ్రహానికి పూలమాల వేసిన సురభి రవీందర్ రావు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** భారత్ మాతా కి జై! భారత రత్న, మహా మేధావి, మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ దీ= అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు తన స్వగ్రామం దాచారం, రాజన్న సిరిసిల్ల జిల్లా లో మన స్ఫూర్తిదాత, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాణి మరియు స్థానికులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్. షిరిడిహిల్స్ . =+ఖ కాలనీ. జగద్గిరి నగర్. వద్ద ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్.డివిజన్ మాజీ కార్పొరేటర్. విజయ శేఖర్ గౌడ్.అధ్యక్షుడు రుద్ర అశోక్. వేణు యాదవ్ దాసు. అంజయ్య. మహేందర్ హనుమంతు .యాదగిరి. పరశురాములు యాకయ్య. గణేష్ నరేష్. మనోజ్ నాని. దుర్గేష్. బ్రహ్మచారి నారాయణ ప్రభాకర్ నవీన్ వెంకటేష్. సంపత్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కోరుకున్నది, కమ్యూనిస్టులు కోరుకున్నది ఒకటే

కుల వివక్షతపై నికరంగా పోరాడింది కమ్యూనిస్టులే...

రాజ్యాంగం ప్రమాదంలో పడింది...

మనుధర్మ శాస్త్రం పై ప్రజలు తిరగబడాలి...

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య...




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** పటాన్చెరులోని శ్రామిక భవన్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్నది, కమ్యూనిస్టులు కోరుకున్నది ఒకటేనని ఆయన అన్నారు, ఆలోచన విధానంలో ఒకటేనని అన్నారు. అంబేద్కర్ కుల వివక్షత పోవాలని, మనుషులంతా సమానంగా ఉండాలని, భూమిని జాతీయం చేయాలని, పెద్ద పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో ఉండాలని కోరుకున్నారని ఆయన అన్నారు, కమ్యూనిస్టులు కూడా కుల వివక్షత లేని సమాజం ఉండాలని, మనుషులంతా ఒకటేనని గత అనేక సంవత్సరాలు నుంచి పోరాడుతున్నది కమ్యూనిస్టులే అనీ అన్నారు .అంబేద్కర్ ఆశయాల కోసం నికరంగా నిలబడుతున్నది, కొట్లాడుతున్నది కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు, అంతే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భూములను జాతీయం చేయాలని, పెద్ద, పెద్ద పరిశ్రమలను జాతీయం చేయాలని ఆయన కోరుకున్నారని ఆయన అన్నారు, కమ్యూనిస్టులు కూడా అదే డిమాండ్ చేస్తున్నారని అన్నారు, భూమిని జాతీయం చేయాలని, పరిశ్రమలన్నీ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కమ్యూనిస్టులు కోరుతున్నారని అన్నారు, అంబేద్కర్ ఆలోచన విధానంలో కమ్యూనిస్టులు ఆలోచన విధానం ఒకటేనని ఆయన మరోసారి గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు ముందుకు తీసుకుపోవడానికి కమ్యూనిస్టులు ఎనలేని కృషి చేస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో, తెలంగాణ రాష్ట్రంలో సైకిల్ యాత్రలు, సదస్సులు, జాతలు ప్రతిఘటన పోరాటాలు దేవాలయ ప్రవేశాలు, రెండు గ్లాసుల పద్ధతి ధ్వంసం చేస్తుందని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి పెను ప్రమాదం వచ్చిందని ఆయన గుర్తు చేశారు, రాజ్యాంగాన్ని సవరించాలని పెద్ద కుట్ర జరుగుతుందని దీనిపట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన అన్నారు. దేశానికి రాజ్యాంగం లేకపోతే మాట్లాడే హక్కు ,ఎటువంటి హక్కులు ఉండవని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని మతోన్మాదులు కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు, మతోన్మాదంపై పోరాడితేనే రాజ్యాంగం రక్షణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మతోన్మాదాన్ని ఓడిస్తేనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలు ముందుకు పోతాయని ఆయన అన్నారు, అంబేద్కర్ వారసులందరూ కూడా మతోన్మాదంపై పోరాడాలని, మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టాలని ఆయన గుర్తు చేశారు, మనుధర్మ శాస్త్రం వల్లనే కుల వివక్షత వచ్చిందని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనధర్మ శాస్త్రం తగలబెట్టారని ఆయన గుర్తు చేశారు. ప్రైవేటీకరణ వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు కావాలని ఆయన అన్నారు. దానికోసం అందరు కొట్లాడాలని అన్నారు ,అట్లనే భారతదేశం సెక్యులర్ దేశమని సెక్యులర్ దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు, అంబేద్కర్ చెప్పినట్టుగా పిల్లలందరినీ చదివించాలని ఆయన గుర్తు చేశారు. చదువుతనే దేశం గురించి తెలుస్తుందని ఆయన అన్నారు, ఆయన చిన్నతనంలోనే ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నడని, కుల వివక్షతను ఎదుర్కొన్నాడని, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. చెరువులో నీళ్లు ముంచాడని, దేవాలయాల ప్రవేశలు చేయించాడని, మహిళలు హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ఆయన అన్నారు, మహిళల బిల్లు ఆనాటి ప్రభుత్వం తిరస్కరిస్తే మంత్రి పదవికి రాజీనామా చేశాడని ఆయన గుర్తు చేశారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశల కోసం అందరు కృషి చేయాలని గుర్తు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, వాజిద్ అలీ ,ఎవ బాబు, జయ రాము, చంద్ర కిరణ్ సింగ్, రామకృష్ణ, ప్రేమ్ దాస్, అహ్మద్ లాల్, మూర్తి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గూడ్స్ షెడ్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కర్క డకయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో, పాలతో శుభ్రపరచి పూలమాలలు సమర్పించి రేపటి జయంతి వేడుకలకు సిద్ధం చేశారు. పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రం చేయించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను అందించిన మహనీయుడని అన్నారు. రాజ్యాంగ రూపకర్తగా దేశ ప్రజలకు హక్కులు కల్పించి, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం తీసుకువచ్చిన యుగపురుషుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.రేపు జరగబోయే 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, యువతకు అంబేద్కర్ స్ఫూర్తిని తెలియజేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకోగా.. మరొకరిని ఆస్పత్రి పాలు చేసింది. హెల్మెట్ ధరించకపోవడమే ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. సోమవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో ఐడిపిఎల్-జగద్గిరిగుట్ట రోడ్డుపై ఈ విషాదం చోటుచేసుకుంది. దేవమ్మ బస్తీకి చెందిన ముద్దుల ప్రశాంత్ (28) అనే యువకుడు ఇంటీరియర్ డిజైనర్‌గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు మునిగాల తారక్ (23)తో కలిసి బైక్‌పై జగద్గిరిగుట్ట వైపు వెళ్తుండగా.. బి.జె.ఆర్ నగర్‌లోని నిజాం హోటల్ సమీపంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన మరో వాహనం వీరిని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ప్రభావంతో బైక్ వెనుక కూర్చున్న ప్రశాంత్ గాలిలోకి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో రక్తస్రావం ఎక్కువగా జరిగింది. బైక్ నడుపుతున్న తారక్‌కు కూడా తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి బాధితులను బి.బి.ఆర్ ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రశాంత్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాద సమయంలో ఇద్దరూ హెల్మెట్ ధరించలేదని, ఒకవేళ హెల్మెట్ ఉండి ఉంటే ప్రశాంత్ ప్రాణాలు దక్కేవని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి సోదరి నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎదురుగా వచ్చిన వాహనదారుడు రాజేష్ బాబు నిర్లక్ష్యంపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాలానగర్ సీఐ నరసింహరాజు ఇలా హెచ్చరించారు.. "బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. చిన్న జాగ్రత్త మీ ప్రాణాలను కాపాడుతుంది. అతివేగంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు."

# ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన

డిపో మేనేజర్ స్వామి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** జహీరాబాద్ ఆర్టీసీ డిపోలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు, న్యాయ కోవిదుడు రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ.శ్వేత ఎంఫ్ తిరుమలేష్,ఆర్టీసీ కార్మికులు నర్సిములు శ్రవణ్ సుందర్ రాజ్ ప్రభాకర్ నాగేందర్ రామ్మూర్తి శ్యామ్ దౌలయ్య కండక్టర్లు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** సదాశివపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సర్పంచ్ ఇందురి భారతమ్మ బాబు ఉపసర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయలు, వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ ఆధ్య హాస్పిటల్ సదాశివపేట వారు ఉచిత వైద్య శిబిర క్యాంపు ఏర్పాటు చెయ్యడం జరిగింది డాక్టర్స్ హరీష్ రెడ్డి, రవీంద్రనాధ్ కోటి, అభినవ్ రెడ్డి, మహేష్, యాదిరెడ్డి, అభిషేక్,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సదా శివపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం సీడీసీ ఛైర్మెన్ గడీల రాంరెడ్డి హాజరై ఈకార్యక్రమంలో నూతన పాలకవర్గం వార్డు మెంబర్స్ ఆంజనేయులు, పసుల ప్రభు,ఆఫ్రిన్ మునీర్, ప్రభాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బేలూరి భీం సెన్ రెడ్డి గ్రామ పెద్దలు గ్రమా పంచాయితీ టీ. సాయిరాజ్, మాణిక్యం, శేఖర్,పాల్గొన్నారు

# విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామం పోస్ట్ ఆఫీస్, పైప్ లైన్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య లేకపోతే స్వేచ్ఛ అసంపూర్ణమని చదువు విలువను ప్రపంచానికి చాటిన మహోన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అశోక్, బేకు మోహన్, వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే గణేష్, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, బాల మల్లేష్, మాధవ రావు, వీరంశెట్టి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వాజ సెల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, విజయనగం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సామా భూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే, కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్రపార్టీ మాజీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, బండి పుల్లయ్య, కట్టా రాములు, వి.వి. రత్నాకర్ రావు లతో కలిసి పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజ్మీరా రాజునాయక్, శ్రీపతి సతీష్, ఆనంద్, గూడెపు రాఘవులు, జగదీష్, మండవ వెంకటేష్ గౌడ్, మహానంది, బాలాజీ గోస్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. భారతరత్న , బి ఆర్ అంబేద్కర్ కి మరొక్కసారి జయంతి నివాళులు అర్పిస్తూ... పెద్ది హేమలత కిషోర్ మరియు మీ వేజండ్ల కిషోర్ బాబు జుఞ. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ. (కూకట్ పల్లి నియోజకవర్గం)

# శేరిలింగంపల్లి గోపి నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ అధ్యక్షులు బృందం ఆధ్వర్యంలో



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. శేరిలింగంపల్లి లోని ముఖ్య కూడలి జిహెచ్ఎంసి కార్యాలయం కి కూతవేటు దూరంలో ఉన్న గోపి నగర్ బాపూనగర్ ప్రశాంత్ నగర్ నెహ్రూ నగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా గొప్పగా నిర్వహించడం జరిగింది. ఉదయం 11 గంటలకు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేదలందరికీ న్యాయం జరిగే విధంగా పోరాటం చేయక తప్పదని అంబేద్కర్ బాటలోనే మనం ఉద్యమం చేసి అధికారం సాధించుకొని బహుజనులకు న్యాయం చేసే వరకు అధికారం అనే. కి. సంపాదించుకునే వరకు పోరాడుదామని బహుజనులకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులుతన సందేశంలో బహుజనులందరూ ఏకం కావాలని ఐకమత్యంతో అధికారం సాధించాలని బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క పోరాట బాటలో నడిచి అధికారం సాధించాలని 79 సంవత్సరాల స్వాతంత్రంలో కూడా మనకు న్యాయం జరగలేదు సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం విద్య వైద్యంలో కూడా మనకు న్యాయం జరగలేదు మనమెంతో మనకంత మన ఓట్లు మనం వేసుకొని సమస్యలను అధిగమించి అధికారం సాధించడమే గొప్ప విషయమని పేర్కొనడం జరిగింది. ఈ పోరాటంలో బహుజనులందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అధ్యక్షులు రమేష్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కార్యవర్గ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు సత్యం, పందు గౌడ్, మహమ్మద్ గౌస్, ఎండి ముక్రం, సభ్యులందరూ చుట్టు కాలనీలా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గోపి నగర్ బాపూనగర్ ప్రశాంతి నగర్ నెహ్రూ నగర్ అన్ని కాలనీలో ఊరేగింపుగా వెళ్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ అంబేద్కర్ భవన్ దగ్గర నిర్వహించడం జరిగింది.

# జస్ట్ కలబందేగా అనుకునేరు.. ఇది వేసవిలో ఓ వరం లాంటిది.. అమేజింగ్ బెనిఫిట్స్..



చిన్న చిన్న గాయాలను నయం చేయడంలో కూడా కలబంద ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని పసుపుతో కలిపి పూయాలి.. ఎందుకంటే ఇది మీ గాయాన్ని ఇన్ఫెక్షన్ నుండి కూడా కాపాడుతుంది. నిజానికి, పసుపులో క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. అయితే కలబంద.. కలబంద అనేది ఇళ్లలో సులభంగా లభించే మొక్క. కలబందలో అనేక యాంటీఆక్సిడెంట్లు, శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. కలబందలో శక్తివంతమైన సమ్మేళనాలు సమృద్ధిగా ఉండటం వలన.. శరీరానికి దాని ప్రయోజనాలు అద్భుతంగా లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కలబంద చల్లదనాన్ని అందిస్తుంది.. కాబట్టి వేసవిలో ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంటి నివారణగా ఉపయోగించడమే కాకుండా, అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో కూడా కలబంద చాలా ప్రభావవంతంగా ఉంటుంది. మీరు దీనిని వడదెబ్బకు చికిత్స చేయడానికి, గజిబిజిగా ఉండే జుట్టును మృదువుగా, ఆరోగ్యంగా చేయడానికి, దంత ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మొదలైన వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. కలబందను చర్మం, జుట్టు కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. దీనితో పాటు మీరు దీనిని కూడా తినవచ్చు. కలబంద రుచి చాలా చేదుగా ఉన్నప్పటికీ, దాని వినియోగం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. కలబందను మీరు ఎన్ని విధాలుగా ఉపయోగించవచ్చు.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.

### అలోవెరాతో కాలిన గాయాల నుంచి ఉపశమనం..

ఇంట్లో పనిచేసేటప్పుడు మీరు కొద్దిగా కాలినట్లయితే, కలబంద మంట నుండి ఉపశమనం పొందడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం, కలబంద ఆకును మొక్క నుండి వేరు చేసిన తర్వాత, దానిని బాగా కడిగి, మధ్యలో నుంచి కత్తిరించండి. జెల్ వైపు పైకి ఉండేలా కాలిన గాయం మీద ఉంచండి. ఇది తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది మరియు బొబ్బలను కూడా నివారిస్తుంది.

### గాయాలను నయం చేస్తుంది

చిన్న చిన్న గాయాలను నయం చేయడంలో కూడా కలబంద ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని పసుపుతో కలిపి పూయాలి.. ఎందుకంటే ఇది మీ గాయాన్ని ఇన్ఫెక్షన్ నుండి కూడా కాపాడుతుంది. నిజానికి, పసుపులో క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. అయితే కలబంద చర్మాన్ని నయం చేయడంలో సహాయపడుతుంది.

### కలబంద రసం త్రాగండి

కలబంద రసం అనేక ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. దీని రసం మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల రక్తంలో చక్కెరను కూడా తగ్గిస్తుంది. ఇది చర్మాన్ని సహజంగా ప్రకాశవంతంగా, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దీనితో పాటు, ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అయితే, ఇంట్లో కలబంద రసం తయారు చేసి తాగకండి, దానిద్వారా కొన్ని ప్రమాదాలు ఉండవచ్చు. మీరు ఏదైనా మంచి బ్రాండ్ నుండి కలబంద రసాన్ని కొనుగోలు చేయవచ్చు. రోజూ కలబంద రసం తాగే ముందు వైద్యుడిని సంప్రదించడం కూడా ముఖ్యం.





### నొప్పిని తగ్గిస్తుంది.

మీ కాలు లేదా చేతిలో చిన్న గాయం అయితే, అంటే కండరాలలో నొప్పి.. వాపు మాత్రమే ఉంటే, కలబంద ఆకులపై ఆవ నూనెను రాసి, వాటిని కొద్దిగా వేడి చేసి, ప్రభావిత ప్రాంతంపై అప్లై చేసి, ఆపై కట్టు కట్టండి. ఇది చాలా ఉపశమనం ఇస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది.

### నోటి ఆరోగ్యానికి కలబంద వాడకం

చిగుళ్ల వాపు, నోటి కుళ్ళు, దుర్వాసనను తగ్గించడంలో కూడా కలబంద సహాయపడుతుంది. మీ దంతాలను శుభ్రం చేయడానికి దీనిని టూత్‌పేస్ట్‌గా ఉపయోగించడం వల్ల తాజాదనాన్ని కాపాడుకోవడానికి, మీ దంతాలను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. దీనితో పాటు, గోరువెచ్చని నీటిలో కలిపి మౌత్ వాష్ గా ఉపయోగించడం వల్ల చిగుళ్ల ఇన్ఫెక్షన్ నివారించడంలో సహాయపడుతుంది.

# జూన్‌లో సందర్శించడానికి బెస్ట్ టూరిస్ట్ ప్లేసెస్ ఇవే!


జూన్ నెలలో కాస్త ఎండలు కూడా తగ్గుతాయి. అయితే ఈ నెలలో సరదాగా మీ పిల్లలు లేదా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో ఎక్కడికైనా టూర్ వెళ్దాం అని ఆలోచిస్తున్నారా. అయితే మీకోసమే అద్భుతమైన సమాచారం. వేసవి సెలవులను ఎంజాయ్ చేయానికి వెళ్లాలి అనుకుంటే ఈ ప్లేసెస్ చాలా బెస్ట్ అంట. అక్కడి ప్రకృతి సౌందర్యానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోవాల్సిందేనంట. ఇంతకీ ఆ ప్లేసెస్ ఏవి అంటే? ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్‌డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి. ప్రశాంతమైన పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు మధ్య ఎంజాయ్ చేయాలి అనుకుంటే లాన్స్‌డౌన్ బెస్ట్ ప్లేస్. ఇక్కడి తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్స్, టిప్ ఇన్ టాప్ వ్యూ పాయింట్, భుల్లా తాల్ వంటివి చూడటానికి చాలా బాగుంటాయి.

1 / 5

అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి. అందమైన పర్వతాల మధ్య, సహజ పండ్లతోటల మధ్య మీ పిల్లలు లేదా ఫ్యామిలీతో సరదాగా గడపాలి అనుకుంటే ముక్తేశ్వర్ బెస్ట్ ప్లేస్. ఇక్కడ ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయం, పర్వతారోహన, చాఫ్లీ కి జాలి, కొంటల్లో ట్రెక్కింగ్ మంచి అనుభూతిని ఇస్తాయి.

2 / 5

మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు. మీరు మీ స్నేహితులు లేదా బంధువులతో ఎంజాయ్ చేయాలి అనుకుంటే కనాటల్ బెస్ట్. ఇక్కడి అందమైన లోయలు, పూలతోటలు, సెలయేళ్లు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి.అలాగే హిల్ స్టేషన్స్, దట్టమైన అడువులు, అందమైన ఆకాశాన్ని చూస్తు ఎంజాయ్ చేయవచ్చు.

3 / 5

భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది. భారతదేశపు మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన చోప్టా బెస్ట్ పర్యాటక ప్రదేశం. ఇక్కడి ఎత్తైన కొండలు, తుంగనాథ్ ఆలయం, ట్రెక్కింగ్, అందమైన ప్రకృతి సౌదర్యం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తుంది.

4 / 5

సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది. సాహస యాత్రికులకు స్వర్గధామం మున్సియారి . ఇక్కడికి వెళ్లాలి అనుకునే వారు చాలా ఎంజాయ్ చేస్తారంట. ఉత్కంఠ భరితమైన ట్రెక్కింగ్ ఆనందాన్నిఇస్తుంది.

# ఈ సమస్యలు ఉన్నవారు పొరపాటున కూడా దొండకాయ జోలికి వెళ్లకండి.. ఎంత డేంజరో



దొండకాయ ఒక పోషకమైన కూరగాయ. దీనిలో ఫైబర్, వివిధ రకాల విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. అయితే, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దొండకాయను తినకూడదు. అలా తినడం వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఉన్న సమస్యలను రెట్టింపు చేయవచ్చు. మరి ఇంతకీ ఎవరు దొండకాయకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. దొండకాయలో ఫైబర్, విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు శరీరం యొక్క వివిధ విధులకు తోడ్పడతాయి. అయినప్పటికీ, కొంతమంది వ్యక్తులు కొన్ని ప్రత్యేక కారణాల వల్ల దొండకాయను ఆహారంలో చేర్చుకోకూడదు.

### దొండకాయ తినకూడని వ్యక్తులు:

**రక్తపోటు ఉన్నవారు..**

దొండకాయ రక్తపోటును తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ, తక్కువ రక్తపోటుతో బాధపడుతున్నవారు ఎక్కువగా దొండకాయ తింటే వారి రక్తపోటు మరింత తగ్గే ప్రమాదం ఉంది. దీనివల్ల నీరసం, మూర్ఛ, తలనొప్పి, అలసట వంటి సమస్యలు కలగవచ్చు. కాబట్టి, తక్కువ బీపీ ఉన్నవారు దొండకాయను మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా మానేయడం మంచిది.

### అలెర్జీ సమస్యలు ఉన్నవారు:

చాలా మందికి చర్మ సంబంధిత లేదా శ్వాసకోశ సంబంధిత అలెర్జీలు ఉంటాయి. ఇలాంటి వారు దొండకాయ తింటే ప్రతిచర్యలు వచ్చే అవకాశం ఉంది. దొండకాయ తినడం వల్ల వికారం, వాంతులు, చర్మంపై దురద, మంట, వాపు వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొందరికి శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల, అలెర్జీ సమస్యలు ఉన్నవారు దొండకాయకు దూరంగా ఉండటం సురక్షితం.

### శస్త్రచికిత్స చేయించుకునేవారు:

ఎవరైనా శస్త్రచికిత్స చేయించుకోబోతున్నట్లయితే, ఆ సమయంలో లేదా ఆపరేషన్‌కు కొన్ని రోజుల ముందు దొండకాయ తినకూడదు. దొండకాయ రక్తంలోని చక్కెర స్థాయిని తగ్గించే అవకాశం ఉంది. ఇది శస్త్రచికిత్స సమయంలో సమస్యలు సృష్టించవచ్చు. వైద్యులు కూడా ఆపరేషన్‌కు కనీసం ఒకటి లేదా రెండు వారాల ముందు దొండకాయ తినడం మానేయమని సూచిస్తారు.


### గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు:

గర్భధారణ సమయంలో దొండకాయలు తినడం గురించి నిపుణులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, వీరు పరిమిత పరిమాణంలో తింటే కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చు. కానీ ఎక్కువగా తింటే మాత్రం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పాలిచ్చే తల్లులు కూడా దొండకాయను ఎక్కువగా తీసుకోకూడదు. ఇది పిల్లలకు జీర్ణ సంబంధిత సమస్యలను కలిగించవచ్చు. కాబట్టి, ఈ సమయంలో దొండకాయ తినే విషయంలో జాగ్రత్త వహించడం ముఖ్యం.

### డయాబెటిస్ ఉన్నవారు:

డయాబెటిస్ ఉన్నవారు సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే దొండకాయను తినవచ్చు. కానీ, ఒకవేళ రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటే దొండకాయ తినడం మంచిది కాదు. దొండకాయ రక్తంలోని చక్కెర స్థాయిలను మరింత తగ్గిస్తుంది. దీనివల్ల నీరసం, కళ్లు తిరగడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, తక్కువ షుగర్ ఉన్నవారు దొండకాయను తినే ముందు వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# సోలోగా.. సేఫ్టీగా!



'సోలో ట్రావెలింగ్'పై అతివలు ఆసక్తి చూపుతున్నారు. ప్రశాంతంగా గడిపిరావడానికి ప్రయాణాలను ఆశ్రయిస్తున్నారు. మానసిక ఒత్తిడి తగ్గేందుకూ.. 'ట్రావెలింగ్'ను మించిన మందులేదని చెబుతున్నారు. అయితే, సరైన అవగాహన లేక.. ఒంటరి ప్రయాణికులు కొందరు ఇబ్బంది పడుతున్నారు. సోలో ట్రావెలింగ్ సేఫ్టీగా సాగాలంటే.. కింది సూచనలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. సోలో ట్రావెల్ చేద్దామనుకుంటే.. తక్కువ లగేజీతో మొదలుపెట్టండి. ఎందుకంటే, ఈ ప్రయాణమంతా మీ లగేజీని మీరే మోయాల్సి వస్తుంది. అందుకే, మీ వెంట ఎన్ని తక్కువ వస్తువులు ఉంటే.. అంతమంచిది. అంతేకాదు.. పొరపాటున మర్చిపోయినా.. దొంగతనానికి గురైనా మీరు ఎక్కువగా నష్టపోరు కూడా! సూట్‌కేసులకు బదులుగా.. బ్యాక్‌ప్యాక్‌ను తీసుకెళ్లండి. బడ్జెట్, సేఫ్టీ సమస్య కాకుండా ఉండాలంటే.. హెూటల్స్‌కు బదులుగా, హాస్టళ్లలో చెక్ ఇన్ అవ్వండి. ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రావెలింగ్ హాస్టళ్లలో తక్కువ ధరలోనే మంచి సేఫ్టీతో కూడిన హాస్పిటాలిటీ లభిస్తుంది. అంతేకాదు.. మీలాగే ఒంటరిగా ప్రయాణించే ఎంతోమంది మహిళలు అక్కడ తారసపడతారు. అలాంటివాళ్లతో కనెక్ట్ అవ్వండి. కలిసి ప్రయాణాలను కొనసాగించండి. కొత్త ప్రదేశాలను సందర్శించినప్పుడు.. మొదటిరోజే మొత్తం తిరిగేయాలని అనుకోవద్దు. ఆయా ప్రదేశాల్లో సర్దుకోవడానికి మీ శరీరానికి కాస్త సమయం ఇవ్వండి. సిమ్లాను సందర్శించిన వెంటనే రాజస్థాన్‌లో వాలిపోయి.. అదేరోజు అక్కడి ఎడారుల్లో విహరిద్దామంటే కుదరదు. మంచుకొండలకు అలవాటైన మీ శరీరం.. ఎడారి ఎండలను తట్టుకోవాలంటే కనీసం ఒక్కరోజైనా పడుతుంది. అలాగే.. ప్రయాణాల వల్ల శరీరం కూడా అలసిపోతుంది.

## అణగారిన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

బి ఆర్ ఎస్ నాయకులు రవి

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పుస్తకాల పంపిణీ




సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** చట్ట సభల్లో బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాసిన పుస్తకాల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమాజంలో ఎన్నో అవమానాలు భరించి చదువు అనే జ్ఞానంతోనే సమాజంలోగుర్తింపుంటుందని భావించి ఉన్నత చదువులు చదివి ప్రపంచంలోనే అత్యధిక డిగ్రీలు పొందినటువంటి మహనీయుడు ప్రపంచ జ్ఞాని అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. కొన్ని సందర్భాల్లో విద్య నేర్పిన గురువుల చేతనే ఎన్నో అవమానాలకు గురై, చిన్ననాటి నుంచి ఎంతో బాధపడుతూ సమాజానికి ఏదైనా చేయాలి ఈ అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలి నాకు జరిగే ఈ అవమానాలు ఇక ముందు ఎవ్వరికీ జరగకూడదని భావించి నిరంతర కృషి,పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి గా సేవలందించిన గొప్పఘనుడు అంబేద్కర్ అని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు దప్పు నర్సింలు కిష్టాపురం రాజు ఏ.రాజ్ కుమార్ కరీం సుదర్శన్ మోహిజ్ శ్రీకర్ షాబీర్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎఎస్ఐ గోవింద్ కుటుంబాన్ని ఎస్పీ పరామర్శించారు

ఎఎస్ఐ కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుంది

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,



సంగారెడ్డి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక ఏప్రిల్ 14-26:** సంగారెడ్డి జిల్లా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎఎస్ఐ గోవింద్ అంత్యక్రియలకు హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, గోవింద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గోవింద్‌కు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మానూర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ గోవింద్ , సోమవారం నాడు రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో మానూర్ ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో పాయింట్ బుక్ తనిఖీ నిర్వహిస్తుండగా, అదే పెట్రోలింగ్ వాహన డ్రైవర్ రామరావ్ (హోంగార్డ్), పోలీసు బొలేరో వాహనం నం. టిఎస్ 09 పిఎ 1098 ను అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడిపి, ఎఎస్ఐ గోవింద్ ను ఢీకొట్టినట్లు చెప్పారు. తీవ్ర రక్త గాయాలైన గోవింద్ ను వెంటనే చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరిశీలించి ఆయన మృతి చెందినట్లు నిర్ధారించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో సహా నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఐలు కోటేశ్వర్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ కళాభవన్ లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

"సిబ్బంది ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : సిబ్బంది సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : నాగిరెడ్డి"









**హంసకలం వార్త, తెలుగు దినపత్రిక .. 14- ఏప్రిల్ -26- :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) మంగళవారం ఆర్టీసీ కళాభవన్ లో అత్యంత ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో టీజీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సిహెచ్. వెంకన్న, ఖుస్రో షా ఖాన్, రాజశేఖర్, సాల్మన్, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్ప తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఒక సమాజం ఎంత పురోగతి సాధించిందనేది ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను ప్రతి ఒక్కరూ మనసా వాచా స్మరించుకోవాలని గుర్తు చేశారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలవడానికి అంబేద్కర్ అందించిన అత్యున్నత రాజ్యాంగమే కారణమని ఆయన కొనియాడారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి, రాజ్యాంగ రక్షణ అందించిన మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరులుగా జీవించడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే అసలైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం పట్ల మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ సానుకూలంగా ఉందని నాగిరెడ్డి గారు స్పష్టం చేశారు. కార్మికులు, సిబ్బంది ఎవరూ కూడా అనవసర ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే సంస్థ యొక్క ప్రధాన ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జేడీ శ్రీమతి సి.నర్మద, ఈడీ లు . సిహెచ్.వెంకన్న, . ఖుస్రో షా ఖాన్, . రాజశేఖర్, .సాల్మన్, ఎఫ్ఏ శ్రీమతి విజయపుష్ప, సిటీఎం ఏం డ సి .శ్రీధర్, సిపిఎం శ్రీమతి ఉషాదేవి, సీఈ(ఐటి) శ్రీమతి శ్రీదేవి, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత, ఎస్సీ, ఎస్టీ యూనియన్ చైర్మన్ రాజయ్య నాయక్, , పలువురు ఆర్ఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా




**హంసకలం వార్త, తెలుగు దినపత్రిక .. 14- ఏప్రిల్ - 26:** రాంనగర్ డివిజన్‌లోని పలు బస్తీలలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాల్లో రాంనగర్ మాజీ కార్పొరేటర్ రవి చారి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవి చారి మాట్లాడుతూ, డా. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.